


## ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన డిసిహెచ్ఎస్

**కొడంగల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** కొడంగల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్ పరిశీలించారు. బుధవారం ఆయన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలను పరిశీలించారు. వైద్యం కోసం ఆసుపత్రికి ప్రతినిత్యం వస్తున్న రోగుల వివరాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై రోగులతో వాకబు చేశారు. అలాగే ఆసుపత్రిలో సౌకర్యాలు తదితర వాటిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.


ఆసుపత్రిలో సౌకర్యాలను పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్

## ఆలయ నిర్మాణానికి సాయం అందిస్తా : మాజీ ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ప్రభాతవార్త, సెప్టెంబరు 4 :** ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న రామాలయం కోసం తనవంతు సహకారం అందిస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు స్పష్టం చేశారు. బుధవారం కిషన్‌నగర్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. మాజీ సర్పంచ్ బత్తుల శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీటీసీ బద్దుల శివరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కట్ట వెంకటేష్ గౌడ్, మిద్దెల శంకర్ రెడ్డి, తదితరుల సమక్షంలో ఆలయ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ విశిష్టత, విగ్రహాల ఏర్పాటు తదితర అంశాలను గ్రామస్థులతో సూచనప్రాయంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. రామయ్య, హన్యానాయక్, నల్ల చిన్నయ్య, నల్ల నర్సింలు, నాగలింగం, విఠ్యాల పాండు, చాకలి శ్రీశైలం, అల్వాల ఆంజనేయులు, విఠాల రవి, తిరుపతిరెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలిగామ పాండు, జోగు భూషణ్, ముకుంద, కృష్ణగౌడ్, ప్రణీత్, సట్లపల్లి భరత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.


చేగూరులో వరం కుంట చెరువును పరిశీలిస్తున్న బక్కని నర్సింలు

## జల వనరులను కాపాడాలి

**చెరువుల, కుంటల పరిరక్షణ కోసం పోరాటం**

**టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు**

**నందిగామ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** జంతు పశుపక్షాదులకు మానవ మనుగడ కోసం జలవనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగుదేశంపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండలంలోని చేగూరు కన్హశాంతివనం బండోని గూడ గ్రామాల పరిసరాలలో కబ్జాకు గురైన చెరువులను కుంటలతోపాటు కాల్వలను చెరువ తూములను రైతులు మ్రెడ్డి ధరూర్ సతీఫ్‌పాటిల్ తుమ్మల నరసిహులు యాదవ్‌లతోకలిసి పరిశీలించారు. చేగూరు నుంచి బండోనిగూడ వెళ్లే దారిలో ఉన్న వరం కుంట చెరువు తుములను మసివేసి కుంటను ఆక్రమించి ప్రహారీ గోడలు నిర్మించు కున్న కన్హ శాంతివనం నిర్వాహకంపై ఆయన నిప్పులు చెరిగారు. మానవాళి మనుగడ కోసం భావితరాల బంగారు భవిష్యత్తు కోసం చెరువులు కుంటలు నీటివాలు కట్టలు చెక్‌డ్యాంలు ఫిడర్ ఛానళ్లతోపాటు కాలువలు తుమూలు నక్ష బాటలు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులను భూకబ్జా చేసి ఆక్రమణకు పాల్పడితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయాల్సివస్తుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా వరం కుంటను కబ్జా చేసి ప్రహరీ గోడను నిర్మించామన్న ఆరోపణలపై కన్హశాంతివనానికి చెందిన చిన్న మధు ఫోన్లో స్పందించారు. కుంటను కబ్జా చేశామని ఆరోపించడంలో నిజం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలు రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్రహరీ నిర్మించామని చెప్పుకొచ్చారు.

# రైతులకు కలెక్టర్ అభినందనలు


రైతులకు చెక్కులను పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి, కలెక్టర్

**కొడంగల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**
వైద్య కళాశాలల ఏర్పాటులో సహకరించిన రైతులు అభినందనీయులని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్‌లోని కడా కార్యాలయంలో వైద్య ఆరోగ్య, పశు వైద్యశాలల నిర్మాణాలకు భూమిని కోల్పోతున్న అప్పాయిపల్లి రైతులకు నష్టపరిహారంగా చెక్కులను, ఇంటి స్థలాల పత్రాలను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ గురునాథ్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు. వైద్య కళాశాలల నిర్మాణాలకు 60 ఎకరాలకు గాను 55 ఎకరాలను 51 మంది రైతుల నుంచి సేకరించి రూ.5కోట్ల 50లక్షల నష్ట పరిహారాన్ని అందజేశారు. ఎకరాకు రూ.10లక్షలు చొప్పున చెక్కులను అదేవిధంగా 125 చదరపు గజాల ఇంటి స్థల ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు రైతులు ఉద్దేశించి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు రైతులు తమ భూములను స్వచ్ఛందంగా ముందుకువచ్చి ఇచ్చి భాగస్వాములైయ్యారని అన్నారు. వైద్య కళాశాలలకు భూములను స్వాదీనం చేసిన రైతు కుటుంబాలకు ఇంటికి ఒకటి చొప్పున విద్యార్హతలను బట్టి వైద్య కళాశాలల్లో అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ముందుగా భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ళ స్థలాలకు లేఅవుట్‌లను రూపొందించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో ప్రాధాన్యత కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం భూములు సా ్వదీనం చేసిన రైతులకు చెక్కులు, ఇంటిస్థలాల ధృవపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అదన పు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, కడా ప్రత్యేకాధికా రి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, నం దారం ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని..

**మహిళ మృతి : ఇద్దరికి గాయాలు**

**పూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఓమహిళ మృతిచెంది ఇద్దరికి గాయాలు అయిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు గేట్ సమీపంలో హైద్రాబాద్, బీజాపూర్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి కథనం ప్రకారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేర గ్రామానికి చెందిన మన్నె రాంచెంద్రయ్య, అతని కూతురు కావలి లావణ్య, అల్లుడు కావలి వెంకటేష్‌లు వికారాబాద్‌జిల్లా పూడూరు మండలం పరిధిలోని మంచన్‌పల్లి గ్రామంలో తమ సమీప బంధువుల వద్ద దశదిన కర్మకు హాజరయ్యేందుకు బుధవారం ఉదయం 11గంటలకు బైక్‌పై బయలుదేరారు. మార్గమధ్యలో పూడూరు గేట్ సమీ పంలోకి రాగానే అతివేగంతో అజాగ్రత్తగా వస్తున్న మరోబైకు ఢీకొట్టడంతో బైకుపై వెళుతున్న కావలి లావణ్య (33)కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందగా, వెంకటేష్‌కు తీవ్ర గాయాలుకాగా, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరళించారు. రాంచెంద్రయ్యకు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతురాలి బంధువుల పిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్**


ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ పావని, కమీషనర్, వైస్‌చైర్మన్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా కుటుంబం బాగుంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మెప్మా సౌజన్యంతో మహిళాశక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ ఎండి. సాబేర్‌ఆలీ, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు విచ్చేసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. మహిళలు స్వయం ఉపాధి కోసం ముందుకు వచ్చి ఇలాంఇ క్యాంటీన్, హోటల్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, కేటరింగ్ కొత్తవి నెలకొల్పాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, చిల్కూరి హేమలత, ఏడిఎంసీ నరసింహ, టిఎంసీ దుర్గామల్లేశ్వరీ, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మహిళా పొదుపు సంఘాల సభ్యులు, మహిళాటౌన్ లెవెల్ ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హామీలన్నీ నెరవేరుస్తాం

**ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి**


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని శాస్త్ర ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అర్హులైన 359 మంది లబ్దిదారులకు రూ.3.74కోట్లు కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులు, అదేవిదంగా 113మంది లబ్ధిదారులకు రూ.29.66లక్షలు ముఖ మంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డకు వరమన్నారు. గతంలో ముఖ్యమంత్రి సహానిధి, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలకు దరఖాసు చేసుకోవాలంటే చాలా ఇబ్బందులు పడేవారని ఇప్పుడు ఈ పథకాలు దరఖాస్తు చేసుకోవడం సులువైచయిందన్నారు. అదేవిదంగా అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫి అవుతుందని కొన్ని సాంకేతిక సమస్యలతో కొంతమంది రైతులకు రుణమాఫి ఆగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మ్రి నిరంజన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పు స్రవంతిచందు, వైస్ ఛైర్‌పర్సన్ బర్లమంగ జగదీశ్వర్ యాదవ్, పిఎసిఎస్ ఛైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, ముఖ్యమంత్రి సహా యనిధి చెక్కుల లబ్ధిదారులు, తదితరులున్నారు.

## ఇన్ముల్‌నర్వలో ఎస్ఇఆర్‌పి సిఈవో దివ్య


మహిళలతో మాట్లాడుతున్న సీఈవో దివ్య ఐఏఎస్

**కొత్తూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామాన్ని బుధవారం ఎస్ఇఆర్‌పీ సీఈవో దివ్య ఐఏఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో ఆమె మట్టి పాత్రల తయారీ యూనిట్‌ను పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా మట్టి ఎత్రలు తయారు చేసే సభ్యురాలతో మట్టి పాత్రల తయారీ విధా నాన్ని, మార్కెటింగ్ ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. తమకు దగ్గరగా పర్యాటకపరంగా జేపీ దర్గా సందర్శక స్థలం ఉంది. ఈ ప్రాంతంలో రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు వస్తారు. అక్కడ మట్టి పాత్రలను అమ్మకాలు చేస్తామని, అలాగే హైదరాబాద్, ఇతర ప్రదేశా లలో వ్యాపారస్థులకు మట్టి పాత్రలను ఎగుమతి చేస్తామని తెలిపారు. దీనికి స్పందిస్తూ సీఈవో మట్టి పాత్రల తయారీ విధానంలో కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టే క్రమంలో వారికి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎస్‌హెచ్‌జి సభ్యుల కులవృత్తులకు సంబంధించి, బీఎల్, ఎస్ఎన్, సీఐఎఫ్, వీవో సంస్థల ద్వారా అందించే రుణాల రూపంలో ఆర్థిక సహాయాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, రాష్ట్రస్థాయి సెర్ప్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పాడిపశువులు, నాటు కోళ్లు, పీఎంఎఫ్ఎంఈ, మిల్క్ ప్రొడక్ట్, టైలరింగ్, బ్యూటీ పార్లర్, ఇతర వ్యాపారాల కోసం కావాల్సిన నైపుణ్య శిక్షణలు, రుణరూపంలో ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మండల సమాఖ్య ఏపీఎం కొండయ్య, సీసీలు టి.రాజప్ప, ఎండీ ఖలీల్, ఎం.లక్ష్మమ్మ, కె.అలివేలు, వీవోఏలు, గ్రామ సంఘంలు ఓబిలు తదితరులు ఉన్నారు.

## 187 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**శామీర్‌పేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు కలిపి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ 187 చెక్కులను మాజీ మంత్రులు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డిలు విచ్చేసి పంపిణీ చేశారు. బుధవారం ఉదయం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో శామీర్‌పేట మండల పరిధిలోని గ్రామాల వారికి, తూంకుంట మున్సిపాల్టీలోని గ్రామాల వారికి 187 మందికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులన లబ్దిదారులకు వారు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం ఆర్థిక సహాయంను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తూంకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండల డిప్యూటీ త హసీల్దార్ సంయుక్త, పలువురు కౌన్సిలర్లు బి.రాజు యాదవ్, పి.నర్సింగ్‌రావుగౌడ్, కె.సురేశ్, మాజీ ఎంపిపిలు డి.ఎల్లుబాయిబాబు, బి.చంద్రశేఖర్ యా దవ్, మాజీ జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, సొసైటీ వైస్‌చైర్మన్.ఐలయ్య యా దవ్, డైరక్టర్ భూమిరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ది శ్రీనివాస్, మాజీ వైస్ఎంపిపి వి.హ్రా దయ్‌కుమార్, మండల బిజెపి అధ్యక్షులు కె.యాదగిరి, ఎంసిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలుయాదవ్, వివిధ పార్టీల నాయకులు కె.కృష్ణారెడ్డి, పి.వీరారెడ్డి, అశోక్‌రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, నర్సింహ్మారెడ్డి, సి.శ్రీనివాస్‌రెడ్డి, చాంద్‌పాష, జహీర్, వి.బిక్షపతి, రాజిరెడ్డి, పవన్, సత్యనారాయణ పాల్గొన్నారు.


కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, పాల్గొన్న రాజేశ్వర్‌రావు తదితరులు

## లోతుకుంట చెరువు తూముకు లీకేజీ..

**తాత్కాలిక మరమ్మత్తులు చేసిన గ్రామ మత్స్యకారులు**


తూముకు లికేజీకి మరమ్మత్తు చేస్తున్న గ్రామ మత్స్యకారుల సంఘం సభ్యులు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లోని లోతుకుంట చెరువు తూముకు బుధవారం లీకేజీ ఏర్పడటంతో గ్రామ మత్స్యకారుల సంఘం సభ్యులు మట్టిపోసి మరమ్మత్తు చేపట్టినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి గ్రామంలోని లోతుకుంట చెరువు నిండి బుధవారం అలుగుపారింది. వర్షానికి నిండిన చెరువు తూములో నుండి నీళ్లు ఉన్న పళంగా లోతట్టు ప్రాంతానికి తరలివెళ్లడంతో గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు, మత్స్యకారుల సంఘం సభ్యులు సంఘటన స్థలికి చేరుకుని అధికారులకు సమాచారమిచ్చినట్లు తెలిపారు. అనంతరం తూము లికేజీ ఆరికట్టడానికి ట్రాక్టర్లతో మట్టితెచ్చి తూము లికేజీని తాత్కలికంగా నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మేడబోయిన పెద్ద రాములు, మేడబోయిన అంజయ్య తదితరులున్నారు. సంఘటన స్థలికి ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది వచ్చి పరిశీలించినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువు నిండి అలుగుపారడం పట్ల గ్రామ మత్స్యకారుల సంఘం సభ్యులు హర్షం వెలిబుచ్చారు.

## వరద బాధితులకు ఒకరోజు వేతనం అభినందనీయం

**కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 4) :** తెలంగాణలో భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు వేతనం అందజేయడం అభినందనీయమని పినపాక ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర నప్రజలకు అండగా మేమున్నామని ముందుకు వచ్చి 130 కోట్ల రూపాయలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. వారికి కార్మిక సంక్షేమ సంఘం తరుపున ధన్య వాదాలు తెలుపుకుంటున్నాము. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వేత్తలు కూడా ముందుకు వచ్చి ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు.

# వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు : ఎస్పీ**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**తాండూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** వినాయక ఉత్సవ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం పోలీసుశాఖ ఆద్వర్యంలో డిఎస్పీ బాలకృష్ణారెడ్డి నేతృత్వంలో తాండూరు పట్టణంలోని దుర్గా గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, హిందూ ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులు రాజుగౌడ్, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ వేడుకల నిర్వాహణతో పాటు పలుఅంశాలపై పట్టణ ప్రముఖులు, ప్రతినిధులు, నేతలు, ఆధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వినాయక ఉత్సవ వేడుకల సందర్భంగా తీసుకోబోయే చర్యలపై చర్చించారు. ముందుగా ఉత్సవ సమితి ప్రతినిధులు, వివిద సంఘాల నాయకుల మాట్లాడుతూ.. తాండూరులో ప్రతి పండగను కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటారని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి గొడవలు, తారతమ్యాలు లేకుండా వేడుకలు జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు చట్టానికి సహకరించాలని కోరారు. చట్టాన్ని ప్రజలు ఎవరు చేతుల్లోకి తీసుకుని అవాం తరాలు సృష్టించరాదని, పోలీసులకు సహకరిం చాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలో డిజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు తహసిల్దార్ తారాసింగ్, తాండూరు పట్టణ, రూరల్ సిఐలు సంతోష్‌కుమార్, అశోక్‌కు మార్ పాల్గొన్నారు.

## కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**చౌడపూర్ సెప్టెంబర్4, ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన సాలె పెంటయ్య గత కొంత కాలంగా అనారోగ్య కారణాల వల్ల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, బాధిత పెంటయ్యను పరామర్శించి, బీఆర్ఎస్ పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మహేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మందిపాల్ యువ నాయకుడు మఠం రాజశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నయ్య, వెంకటయ్య, నబి, తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

## గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి : ఎమ్మార్పీఎస్ డిమాండ్

**కొందుర్గు, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) :** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షి యల్ విద్యాలయాలను ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఆనేగళ్ల ఆనంద్‌మాదిగ రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. ఉబధవారం నాడు ఎమ్మార్పీఎస్ నాయకులు బృందం స్తానిక టీజీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల్లో పూర్తి స్థాయిలో లెక్చరర్ల నియమాకం ఉన్న వారిని తొలగిస్తామంటే విద్యార్థుల భవిష్యత్ ఏమి కావాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికే గురుకులాలో నాణ్యమైన విద్యా, భోజనం అందటములేదని మెరుగైన సౌకర్యాలు లేవని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి విద్యాశాఖ కార్యదర్శి ఆలుగు వర్షిణి ఇచ్చిన జీఓను వెనక్కి తీసుకొని ఆమెను సస్పెండ్ చేయాలని వారు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు దుర్గని శ్రీనివాస్, తొండపల్లి సుదర్శన్, పుర్ర రాజు, బోయ ప్రశాంత్, ఆనందం, వెంకటేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ నరేందర్

## మున్సిపాల్ కార్యాలయంలో సాధారణ సమావేశం

**షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) :** పట్టణ అభివృద్ధికై షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్ ఆధ్వర్యంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ అభివృద్ధి, ప్రతిపాదనలపై సమీక్ష సమావేశంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిల్ సభ్యులు తదితరులు చర్చించి ఏకగ్రీవంగా తీర్మాణాలు చేపట్టారు. అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా నిమజ్జనంపై సహితం ఛైర్మన్ కౌన్సిల్ సభ్యులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, కమీషనర్ వెంకన్న, వైస్‌చైర్మన్ నటరాజన్, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రావెల్స్ బస్సులను నగరంలోకి అనుమతించాలి : గోపాల్ రెడ్డి



మాట్లాడుతున్న అధ్యక్షుడు గోపాల్ రెడ్డి

**తార్నాక, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** ట్రావెల్స్ బస్సులను నగరంలోకి ఆనుమతి నివ్వాలని తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కార్యదర్శి నర్సింహ్మారెడ్డి పోలీసు అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఉపాధి కల్పించలేకపోయినా తామే స్వయం ఉపాధి పొందుతూ ఎంతో మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ట్రావెల్స్ వ్యాపారంపై చాల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని వెల్లడించారు. తమ జీవనోపాధిని దెబ్బతీసే విధంగా ట్రాఫిక్ పోలీసులు వ్యవహరించడం ఆందోళన కల్గిస్తుందన్నారు. అసలే తమకు వ్యాపారాలు లేక ట్రావెల్స్ బస్సుల నిర్వాహణ లేక కుటుంబాన్ని పోషించలేక అనేక అవస్థలు పడుతున్నామని చెప్పారు. మరో వైపు తమ వాహనాలకు పర్మిట్ల పేరుతో వేల రూపాలు ట్రాక్స్ రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా తమ పట్ల మానవతాదృక్పదంతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సామయ్య, కొండల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఉపేందర్ తధితరులు పాల్గొన్నారు.

## డివిజన్లలో సిసి రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం



సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మేయర్

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 2, 31 డివిజన్లలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అల్మాస్‌గూడ పాత గ్రామం, బడంగ్‌పేట్ గ్రీన్ రిచ్ కాలనీల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్థానికులతో కలిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో డిఇ జ్యోతిరెడ్డి, ఏఇఇ వినీల్‌కుమార్, కార్పొరేటర్లు జెనిగె పద్మ అయిలయ్య యాదవ్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు కుంచె నాగేందర్‌గౌడ్, నవారు మల్లారెడ్డి, దిండు శ్రీనివాస్‌గౌడ్, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పాలిటెక్నిక్ కళాశాలలో వసతులు కల్పిస్తాం: ఎమ్మెల్యే శ్రీ గణేష్

**అడ్డగుట్ట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:**
పాలిటెక్నిక్ కళాశాలకు అన్ని వసతులు కల్పిస్తామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. బుధవారం ఈస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులు నుంచి సమస్యలు తెలుసుకోవడంతో పాటుగా వారితో కలిసి ఆయన భోజనం చేశారు. మంచినీటి సమస్యతో పాటుగా మరుగుదొడ్లు అద్వాన్నంగా ఉన్నాయని ఐదు దశాబ్దాలు క్రితం నిర్మితమైన భవనం శిధిలావస్థకు చేరిందని విద్యార్థులు తెలిపారు. హాస్టల్‌లో అరకొర వసతులుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. సమస్యలు అన్నింటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ప్రిన్సిపల్ అన్నపూర్ణ, మహిళ కళాశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ప్రొఫెసర్ రాజశేఖర్ ఎంపిక

**అత్తాపూర్ సెప్టెంబర్4,ప్రభాతవార్త :** గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇచ్చే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం డిన్ డాక్టర్ మర్రి రాజశేఖర్ ఎంపికయ్యారు. ప్రస్తుతం ములుగు ప్రధాన కేంద్రంగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో డిన్ ఆఫ్ హార్టికల్చర్,డిన్,పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్‌తో పాటు పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ సైన్సెస్ ఇన్‌ఛార్జ్‌గా భారతీయ వ్యవసాయ పరిశోధన మండలికి వర్సిటీ నుండి నోడల్ ఆఫీసర్‌గా సేవలందిస్తున్నారు.డాక్టర్.మర్రి రాజశేఖర్‌కి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల తోటి ప్రొఫెసర్లు,పరిశోధన విద్యార్థులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి

### -బిజెపి నేత బొక్క బాల్‌రెడ్డి

**అత్తాపూర్ సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** భారీ వర్షాలు,వరదలతో అల్లాడుతున్న ప్రజలని,మరింత భయపెడుతున్న డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధులకి తోడు,స్వైన్ ఫ్లూ కేసులు రిపోర్ట్ అవ్వడం చాలా ఆందోళన కలిగిస్తుందని రాజేంద్రనగర్ బిజెపి నేత బొక్క బాల్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ....ప్రభుత్వం ఆరోగ్యం శాఖ,వెంటనే వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.హైదరాబాద్,రంగారెడ్డి పరిధిలో స్వైన్ ఫ్లూ కేసులు నమోదు అవ్వడం ఆందోళనకరమని జిహెచ్‌ఎంసి,తెలంగాణ ఆరోగ్యశాఖ ఈ వ్యాధుల నివారణకు వెంటనే సక్రమ చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని మంచి పరిశుభ్రత పాటించాలని కోరారు.ప్రజలకి ఎటువంటి కష్టం రాకుండా ఉండాలని వినాయకుడిని ప్రార్థిస్తున్న అన్ని పేర్కొన్నారు.

### హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ముషీరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** హైడ్రా పేరుతో సామాన్య ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూళ్లు చేస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. బుధవారం టీడీపీ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర శివారు ప్రాంతాలలో అధికార పార్టీకి చెందిన కొందరు సామాన్య ప్రజల భూములు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్నాయని భయపెడుతూ తమకు డబ్బులు ఇస్తే తాము చూసుకుంటామని చెబుతూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, హైడ్రా పరిధిలోకి వచ్చే స్థలాలను గుర్తించి, అక్రమంగా వసూళ్లు చేస్తున్న దళారుల నుండి సామాన్య ప్రజలను కాపాడాలని కోరారు. హైడ్రాకు తాము వ్యతిరేకం కాదని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి,అసలు పర్మిషన్‌లుఎవరు ఇచ్చారో గుర్తించి, వారిపై చర్యలు తీసుకోవాలని,సామాన్యప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు.

### ప్రయాణీకులకు మేలు చేయడమే లక్ష్యం

**శామీర్‌పేట సెప్టెంబర్4,ప్రభాతవార్త :** హైదరాదుకు చెందిన క్యాబ్,ఆటో బుకింగ్ యాప్ మన యాత్రి శరవేగంగా ప్రాచుర్యం పొంది నగర్ ప్రయాణ సవాళ్లను ఎదుర్కొవడంలో గేమ్ ఛేంజర్‌గా ఎదుగుతోంది.పిపుల్ ఫస్ట్ విధానంతో మన యాత్రి 35వేల ఆటోలు 25వేల క్యాబ్ సర్వీసులు ఇన్నాళ్లు ఉన్న సంప్రదాయ యాప్లకు విశ్వసనీయమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తోంది. ఇది హైదరాబాద్ ఫేవరెంట్ యాప్‌గా మారి డ్రైవర్లకు ప్రయాణీకులకు కూడా మేలు చేస్తున్నట్లు తెలిపారు.

## అల్వాల్‌లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించండి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే

**అల్వాల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** అల్వాల్ ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. బుధవారం కలెక్టర్‌ను కలిసి ఆయన ప్రజా సమస్యలకు సంబంధించి వినతి పత్రం అందించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుతో పాటుగా ఫైర్ స్టేషన్, గ్రంధాలయం, కౌకూర్ తెల్లకుంట చెరువు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తుర్కపల్లి ముంపు ప్రాంతాలులో ఎమ్మెల్యే పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు దోలి రమేష్, అనీల్ కిషోర్ ఇతరులు పాల్గొన్నారు

## ఎస్ఎస్‌కె సమాజ్ అభివృద్ధికి పాటుపడతాం



ఎస్.ఎస్.కె సమాజ్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధి రతన్‌మహేష్

**బేగంబజార్,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
న్యాయస్థానం ఆదేశాల మేరకు తాము నడుచుకుంటూ ఎస్.ఎస్.కె.సమాజ్ అభివృద్ధి కొరకు పాటుపడుతామని శ్రీసోమవంశీ సాహస్రార్జున క్షత్రీయ సమాజ్ ప్రతినిధులు రతన్‌మహేష్,నగరి రాధకృష్ణ,జ్యోతిప్రభు, కోటరవి, విశ్వనాథ్ లక్ష్మినారాయణలు తెలిపారు.ఈమేరకు రహీంపురాలోని ఎస్.ఎస్.కె సమాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2010 నుంచి 2024 ఆగస్టు వరకు కార్యదర్శిగా కొనసాగిన కాటిగార్ శంకర్,కోశాధికారి శివరతన్‌లు కొనసాగారు.గత ఏప్రిల్ 23వ తేదిన జరిగినఎస్.ఎస్.కె సర్వసభ సమావేశంలో శంకర్, శివరతన్‌లను లెక్కలు చూపించాలని కోరగా అందుకుగా ఎలాంటిలెక్కలు చూపించకపోవడంతో కమిటి తీర్మానం మేరకు శంకర్,రతన్‌లను బహిష్కరించినట్లు చెప్పారు. దాదాపు14 సంవత్సరాల పాటు ఎస్.ఎస్.కె సమాజ్ పదవిలో కొనసాగిన వారు లావాదేవీల లెక్కలు చూపించమనికోరినట్లు తెలిపారు.ప్రస్తుతం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా స్టే ఇచ్చినట్లు చెప్పారు.అంతేకాకుండా న్యాయస్థానంఎస్.ఎస్.కె సమాజ్‌కు చెందిన అర్హులైన వారిని ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తరువాత ఎస్.ఎస్.కెసమాజ్ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించినట్లు చెప్పారు.12మంది మేనేజింగ్ కమిటి కొనసాగుతుందన్నారు.ఈ సమావేశంలో చవాన్ యశ్వంత్‌రావు,పి.నర్సింగ్‌రావు,పవార్‌గణేష్,గణేష్‌చవాన్, విశ్వనాథ్‌లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### గోషామహల్ పోలీస్‌స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి నిర్మించవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ప్లైఉడ్,అండ్ గ్లాస్ డీలర్స్‌చైర్మన్ ఎస్.సతీష్‌రెడ్డి

**గోషామహల్,సెప్టెంబర్ 4ప్రభాతవార్త:**
గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణాన్ని వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ప్లైఉడ్ అండ్ గ్లాస్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఎస్.సతీష్‌రెడ్డి, ప్రతినిధులు బెజ్జిని శ్రీనివాస్,రాజేష్ అగర్వాల్, మనీష్‌జైన్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం గోషామహల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా గోషామహల్ పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.ఈ ప్రాంతం పూర్తి పెరుగుతున్న జనాభాఅనుగుణంగా రహదారులు లేవు.ఇరుకైన రోడ్లతో స్థానిక ప్రజలు,వ్యాపారులు అనేకఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు.పోలీస్‌స్టేడియంలో ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం ద్వారా బేగంబజార్, చుడీబజార్, హిందీనగర్,చాక్నవాడి తదితర బస్తీల ప్రజలు అనేక ఇబ్బందులు తప్పవన్నారు.ప్రభుత్వం మరోసారిఆలోచించి నూతన ఆసుపత్రి నిర్మాణం వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈసమావేశంలోఎం.రమేష్,మనోజ్‌జైన్,రాజ్‌కుమార్,బిఆర్ఎస్ నాయకులు వినోద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అడ్డగుట్ట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** ఆక్రమణకు గురైన ప్రభుత్వ భవనం ...పట్టించుకోని బీసీ వెల్ఫేర్ అధికారులు అనే శీర్షికతో వార్తా దినపత్రికలో బుధవారం వచ్చిన కథనానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పందించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భుమిని, షెడ్డుపై విచారణ జరిగిపి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## శాశ్వత పరిష్కారానికి నూతన పైప్‌లైన్



హైమావతి నగర్‌లో మంచినీటి పైప్‌లైన్ కోసం మెట్రో వాటర్ వర్క్స్ ఎమ్‌డి అశోక్‌రెడ్డికి శాంక్షన్ లెటర్‌ను అందజేస్తున్న సద్గుణ రెడ్డి, గూడురు శ్రీధర్‌రెడ్డి

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
గత కొద్ది రోజులుగా హైమావతి నగర్ బస్తీలో మంచి నీటి పైప్‌లైన్‌లో కలుషిత నీరు సరఫరా అవుతుండటంతో స్థానికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో శాశ్వత పరిష్కారంగా నూతన పైప్‌లైన్ ఏర్పాటుకోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిధులు మంజూరు చేయించారు. స్థానికంగా బీజేపి నాయకులు సద్గుణరెడ్డి గూడురు శ్రీధర్‌రెడ్డిలు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన స్పందించి ప్రజలకు అన్ని విధాల సౌకర్యంగా ఉండేలా కలుషిత నీరు సరఫరా కాకుండా వాటి స్థానంలో కొత్తపైప్‌లైన్ ఏర్పాటు కోసం నిధులు కేటాయించారు.అందుకు సంబంధించిన లెటర్‌ను ఎమ్‌డి అశోక్‌రెడ్డికి అందజేశారు.ఈకార్యక్రమంలో ప్రేమకళ, సురేష్‌గౌడ్, సోమసుందర్, ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## జలమయమైన అయోధ్య విల్లాలు

### -నాలా ధ్వంసంతోనే కాలనీలోకి వరదనీరు



కాలనీలోకి చేరిన వరద నీరు

**దుండిగల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
ఎడతెరిపి లేని వర్షానికి దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహాదూర్‌పల్లిలోని అయోధ్య విల్లాలు జలమయమయ్యాయి. నాలా ఆక్రమణలతో వరద నీరు ప్రధాన రహదారి గుండా ప్రవహిస్తూ కాలనీలోకి పోటెత్తింది. దీంతో సుమారు 90 విల్లాల్లోకి నీరు చేరడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. బహాదూర్‌పల్లి నెమలిగుట్ట నుండి బొబ్బఖాన్ చెరువులోకి ప్రవహించే వరద కాలువను ఓ నిర్మాణదారుడు పూడ్చివేశాడు. అదే విధంగా బొబ్బఖాన్ చెరువును నుండి దిగువన ఉన్న లింగం చెరువులోకి వెళ్ళే నాలాను మరో నిర్మాణదారుడు ధ్వంసం చేశాడు. ఫలితంగా వరద నీరు ప్రధాన రహదారి గుండా ప్రవహిస్తూ వచ్చి అయోధ్య విల్లాలోకి చేరుతుంది. ఈసమస్య గత ఏడాది ఉత్పన్నమైనప్పుడు పరిష్కరించాలని కాలనీవాసులు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు మొరపెట్టుకున్నారు. అయితే అధికార యంత్రాంగం కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత నిస్తూ కాలనీ సమస్యను ఏమాత్రం పట్టించుకోకపోవడంతో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి మరోసారి అయోధ్యవిల్లాలు జలమయంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## డాక్టర్ అత్యాచార నేరస్తులను రక్షిస్తున్న పోలీస్ కమిషనర్‌ను తొలగించాలి

**సైఫాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** కలకత్త మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ అభయ అత్యాచార, హత్య నేరస్తులను రక్షిస్తున్న నగర పోలీస్ కమిషనర్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది మహిళలు, ట్రాన్స్ జెండర్స్ బుధవారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. కోవ్వోత్తులతో ప్రదర్శన చేపట్టిన వారు పెద్ద ఎత్తున మహిళలకు రక్షణ కల్పించాలని, మహిళల హక్కులు, రక్షణకై పోరాడుతామని, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నవారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ నినాదాలు చేశారు. మహిళా, ట్రాన్స్‌జెండర్ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పివోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ తదితరులు మాట్లాడుతూ అభయపై అత్యాచార, హత్యా ఘటన జరిగి నెల రోజులు కావస్తున్నప్పటికి ఇంతవరకు పోలీస్ అధికారులు నేరస్తులను అరెస్టు చేయలేదని ఆరోపించారు. పోలీసులు సైతం దోషులను రక్షించే ప్రయత్నంలో భాగస్వామ్యమైనారని అర్థమవుతున్నదని, కలకత్తా పోలీస్ కమిషనర్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు సజయ, జ్యోతి, అరుణ, రాంబాబు, విజయ, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యసాహిత్య కృషీవలుడు ఆచార్య ఫణీంద్ర

### -ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి



ఉషోదయయుగం గ్రంథాన్ని రమణాచారికి అంకితమిస్తున్న ఫణీంద్ర దంపతులు, గౌరీశంకర్, వసుంధర, ఎస్వీ తదితర అతిథులు

**నాంపల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :**
ప్రముఖకవి ఆచార్య ఫణీంద్ర నిత్యసాహిత్య కృషీవలుడని ఏప్రక్రియనైనా తనదైన ప్రత్యేకతను జోడిస్తూ రచనలు చేస్తూ ఉండడం ఆనంద అభినందనదాయకమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐ.ఎ.ఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. యువభారతి, నవ్యసాహితీ సమితి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రాత్రి శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషా నిలయంలో ప్రముఖకవి డా. ఫణీంద్ర రచించిన ఉషోదయయుగం గ్రంథాన్ని ముఖ్యఅతిథులుగా పాల్గొన్న డా. కె.వి.రమణాచారి, ప్రముఖ సాహితీవేత్త ఆచార్య వంగపల్లి విశ్వనాథలు ఆవిష్కరించి ఇరు నిర్వాహక సంస్థలు సాహిత్యానికి చేస్తున్న సేవలను కొనియాడారు. గ్రంథకర్త ఫణీంద్ర, శ్రీవల్లి ఫణీంద్ర దంపతులు ఈ గ్రంథాన్ని డా. కె.వి.రమణాచారికి అంకితమిచ్చి ఘనంగా సత్కరించగా ఉషోదయయుగం కృతిని స్వీకరించడం సోదరతత్వానికి పతాగక, మైత్రీబంధానికి ప్రతీక అని ప్రస్తుతించారు. సుప్రసిద్ధ విమర్శకుడు ఆచార్య ఎస్వీరామారావు సిద్ధాంతగ్రంథ పర్యవేక్షకులుగా గురువందనాన్ని స్వీకరించారు. ఆచార్య గౌరీశంకర్ సభాధ్యక్షతన వహించగా జి. వసుంధర, డా.జిఎల్‌కె.దుర్గ, ఎస్వీరామారావు, డా. జయరాములు పాల్గొని ప్రసంగించారు.

## దివ్యాంగ సంస్థ రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



రాజ్‌భవన్‌లో దివ్యాంగ సంస్థ రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, పద్మావతి

**నాంపల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :**
ప్రముఖ నృత్యకారిణి, మూడుసార్లు జాతీయ అవార్డుల గ్రహీత, ఇన్‌స్టిట్యూట్ ఫర్ దివ్యాంగ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. పద్మావతి సహ దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ఇన్‌స్టిట్యూట్ ఫర్ దివ్యాంగ్ సంస్థ నవంబరులో నిర్వహించనున్న రజతోత్సవ వేడుకల ప్రత్యేక పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నరు జిష్ణుదేవ్ వర్మచే బుధవారం రాజ్‌భవన్‌లో ఆవిష్కరింపజేశారు. ఎంతో ఆప్యాయతతో తనను ఆహ్వానించిన గవర్నరుకు తమ సంస్థ గత 25ఏళ్లుగా దివ్యాంగుల కోసం చేస్తున్న వివిధ సేవలు, కార్యక్రమాలను వివరించినట్లు, రజతోత్సవ వేడుకలకు ప్రత్యేక సావనీర్‌ను తీసుకురాబోతున్నట్లు, ఆయా కార్యక్రమాలకు గవర్నరును ఆహ్వానించగా ఆయన నిండుమనస్సుతో అంగీకారం తెలిపి, ఒక దివ్యాంగురాలై ఉండి కూడా తోటి దివ్యాంగులకు సేవలను అభినందించి బ్రేవ్ లేడీ అని ప్రశంసించినట్లు పద్మావతి పేర్కొన్నారు.

## నిరంతర అధ్యయనం, విషయ పరిజ్ఞానం విజయానికి సోపానం

### -తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి



కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయులు కె.శ్రీనివాస్, కృష్ణప్రదీప్ తదితరులు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:**
నిరంతర అధ్యయనం, విజయ పరిజ్ఞానం విజయానికి సోపానం అని ప్రముఖులు పేర్కొన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ట్వెంటిఫస్ట్ సెంచరీ ఆధ్వర్యంలో గ్రూప్-1, గ్రూప్-2 పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వాహక సంస్థ అధినేత కృష్ణ ప్రదీప్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరై ప్రసంగించారు. పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే విధానం, రాసే పద్ధతి వివరించారు. సిలబస్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ, ప్రొఫెసర్ చింతా గణేష్ పరీక్షల సిలబస్ గురించి వివరించారు. ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలోమీడియా పాత్రపై ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కళాప్రక్రియల ఆంధ్రప్రాంత పత్రికలు క్రియాశీలక పాత్ర పోషించాయని, నైజాం పాలనలో తెలుగుపత్రికలు లేవని, ఉర్దూపత్రిక చేతిలో ఉండడం గొప్పగా భావించేవారన్నారు. తెలుగు వారిలో భాషా స్పృహ పెరిగిన తర్వాత శ్రీకృష్ణభాషా నిలయం గ్రంథాలయం ఏర్పడిందన్నారు. గ్రంథాలయంలోనే సమావేశాల జరిగేవన్నారు. తొలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్ళు, నిధులు, నియామకాలు అంశం కాగా అప్పటిపత్రికలు పాత్ర అంతగా లేదన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ మాట్లాడుతూ అపజయం వస్తే నిరాశ చెందక విజయానికి మెట్లుగా భావించి నిరంతర ప్రయత్నంతో లక్ష్యం సాధించవచ్చన్నారు.

## గురువుల వద్ద పెరిగాను కాబట్టే ఈ స్థాయికి చేరా

### - ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి



ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:**
చిన్నతనం నుండే గురువుల శిష్యపరంపరలో విద్యను అభ్యసించడం మూలంగానే తాను ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఎందరోమహానుభావులు మధుర స్మృతులు కార్యక్రమంలో భాగంగా బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన పూర్వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణణ్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చారిత్రక నవలాచక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌కు గురుసత్కారం నిర్వహించారు. అనంతరం మధుసూదనాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంటే పాఠ్యపుస్తకాలులోని అంశాలు చెప్పేవారే కాదని, జీవితమార్గం చూపేవారని ఉపన్యాసకుడిగా, ఉపకులపతిగా, రాయబారిగా, రాజనీతిజ్ఞుడిగా, మేధావిగా, ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా ఇలా ఏకకాలంలో ఇన్నిరకాలుగా ప్రతిభను కనబర్చిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణణ్ అని అన్నారు. ఇటువంటి మహనీయులను, మహానుభావులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ముదిగొండ శివప్రసాద్ మహోన్నత ఆచార్యులు అని కీర్తించారు. కార్యక్రమంలో నటుడు, కవి, పండితులు డాక్టర్ అక్కిరాజు సుందరరామ కృష్ణ, యువకళావాహిని సంస్థ అధినేత లంక లక్ష్మినారాయణ, ఉత్తమ ఉపాధ్యాయురాలు పేరి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చే వరకు ఉద్యోగాలు నిలిపివేయాలి : మందకృష్ణ మాదిగ



టిజిపిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందచేస్తున్న వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ

**గన్‌ఫౌండ్రి,సెప్టెంబర్ 4ప్రభాతవార్త:**
టి.జి.పి.ఎస్.సి. ద్వారా భర్తీ కాబోయే ఉద్యోగాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రాతిపదికన నియామకాలు చేయాలని కోరుతూ టి.జి.పి.ఎస్.సి చైర్మన్ మహేందర్‌రెడ్డిన్ని కలిసి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ,ఎంఆర్‌పిఎస్ ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందచేశారు.మహేందర్‌రెడ్డిని కలిసి వర్గీకరణ విషయమై వివరించారు.ఎస్సీ వర్గీకరణ సాధణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆద్వర్యంలో గత 30ఏళ్లుగా రాజీలేని పోరాటం చేసినట్లు చెప్పారు.గతనెల ఆగస్టు1వతేదిన సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిల రాజ్యాంగం ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ పట్ల రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న అధికారాలను నొక్కి చెబుతూ చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా మందకృష్ణమాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెను వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అవుతుందని అన్నట్లు ఆయన గుర్తు చేశారు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో మాదిగ ప్రజాప్రతినిధులందరు కలుపుకుని,ఎంఆర్‌పిఎస్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిన్ని కలిసి ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయాలని,అలాగే ఇప్పటి వరకు ఇచ్చినా,ఇవ్వబోతున్న ప్రతి నోటిఫికేషన్‌లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని కోరినట్లుచెప్పారు.గ్రూపు1,2,గ్రూపు 3,4, డి.ఎ.ఓ,సి.డి.పి.ఓ అనేక ఉద్యోగ నియామకాలను ఎస్సీ వర్గీకరణ ప్రకారమేభర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు గోవింద్ నరేష్,ఎంఆర్‌పిఎస్ ప్రతినిధులు చిప్పలపల్లి సోమ శేఖర్ మాదిగ,నర్సింహ్మామాదిగ,పూజల్లో రవిమాదిగ,కొమ్ముశేఖర్‌మాదిగ, లక్ష్మణ్‌మాదిగ,నర్సింహ్మామాదిగ,సుధాకర్‌మాదిగ పాల్గొన్నారు.

## స్కూల్‌కు వెళ్తున్న అక్కాతమ్ముళ్లను కిడ్నాప్ చేసిన ఆటోడ్రైవర్

**-మరో ఆటోడ్రైవర్ సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు**
**-గంటల వ్యవధిలోనే తల్లిదండ్రుల ఒడికి చేర్చిన పోలీసులు**

**గచ్చిబౌలి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త**
స్కూల్‌కు వెళ్తున్న అక్కా, ఇద్దరు తమ్ముళ్లను ఓ ఆటోడ్రైవర్ మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేయగా, పోలీసులు సకాలంలో స్పందించి గంటల వ్యవధిలోనే కిడ్నాప్‌కు గురైన చిన్నారులను తల్లిదండ్రుల ఒడికి చేర్చారు. మాయమాటలు చెప్పి ఆటోలో ఎక్కించుకున్న ఓ ఆటోడ్రైవర్ కిడ్నాప్ చేయగా, మరో ఆటో డ్రైవర్ ఆటోలో ఉన్న చిన్నారులను గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులను కాపాడి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... కొండాపూర్ పరిధిలోని మజీద్‌బండలో నివాసం ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తికి ఓ కుమార్తె(14), ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరంతా మజీద్ బండలోనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. ఇంటి నుంచి పాఠశాల దగ్గరే కావడంతో ఒకే కుటుంబానికి చెందిన అక్కా, ఇద్దరు తమ్ముళ్లు నడుచుకుంటూ పాఠశాలకు వెళ్తుంటారు. బుధవారం ఉదయం 8.30 ప్రాంతంలో ముగ్గురు చిన్నారులు కలిసి నడుచుకుంటూ పాఠశాలకు వెళ్తున్నారు. కాగా మజీద్‌బండలోనే నివాసం ఉండే ఆటోడ్రైవర్ కిరణ్ ముసాద ప్రసాద్(35) వీరిని గమనించి పాఠశాలకు తీసుకువెళ్తానని మాయమాటలు చెప్పి ఆటో ఎక్కించుకున్నాడు. చిన్నారులు చదువుతున్న మజీద్‌బండ ప్రభుత్వ పాఠశాల వైపు వెళ్లకుండా గుల్మోహర్ పార్కు కాలనీ వైపు వచ్చాడు. కాగా ఆటోలో ముగ్గురు చిన్నారులను చూసిన మరో ఆటో డ్రైవర్ అమీన్‌పూర్‌కు చెందిన సాంబయ్య అనుమానంతో పోలీసులకు సమాచారం అందించాడు. సాంబయ్య ఇచ్చిన సమాచారంతో వెంటనే అప్రమత్తమైన చందానగర్ పోలీసులు చిన్నారులతో వెళ్తున్న ఆటోను వెంబడించి పట్టుకున్నారు. 10 గంటల ప్రాం తంలో ముగ్గురు చిన్నారులతో పాటు ఆటో డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పాఠశాలకు వెళ్లి వివరాలు సేకరించిన అనంతరం తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదం డ్రులు ఇచ్చిన సమాచారంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కిందకు వస్తుందని గుర్తించిన పోలీసులు కిడ్నాప్‌కు ప్రయత్నించిన ఆటో డ్రైవర్‌తో పాటు చిన్నారులను గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. ఈమేరకు గచ్చిబౌలి పోలీసులు చిన్నారుల తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యా ప్తు చేపట్టారు.

కాగా నిందితుడు చిన్నారులను ఎందుకు కిడ్నాప్ చేశాడనే విషయమై విచారణ చేపడుతున్నామని గచ్చి బౌలి ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలి : చార్మినార్ ట్రాఫిక్ ఏసిపి లక్ష్మణ్



కార్యక్రమంలో చార్మినార్ ట్రాఫిక్ ఏసిపి కె.లక్ష్మణ్,కార్పొరేటర్ మహ్మద్ సలీం

**చార్మినార్,సెప్టెంబరు 4 ప్రభాతవార్త :**
వాహనదారులు తప్పకుండ ట్రాఫిక్ నియమాలు పాటించాలని చార్మినార్ ట్రాఫిక్ ఏసిపి కె.లక్ష్మణ్ అన్నారు.పాతబస్తీ చందూలాల్ బారాదరిలోని న్యూ మోడల్ హైస్కూల్‌లో బుధవారం ఐసిఐసిఐ లామ్‌బార్ట్ సహకారంతో ట్రాక్స్ ఎస్ సొసైటీ, న్యూ మోడల్ హైస్కూల్ సంయుక్తంగా నిర్వహించిన రోడ్డు భద్రత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనా లను నడపాలని తెలిపారు.విద్యార్థులు రహదారిని దాటే సమయంలో జాగ్రత్తగా వెళ్లాలని ఆయన తెలియజేశారు.విద్యార్థులకు భద్రత,ట్రాఫిక్ నియమాలు గురించి వివరించారు.న్యూ మోడల్ హైస్కూల్‌కు చెందిన వంద మంది విద్యార్థులు,తల్లిదండ్రులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దూద్‌బౌలి డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ సలీం,ప్రాజెక్టు అధికారి రాజేష్ నీమ్‌కర్,అజయ్ కుమార్,న్యూమోడల్ హైస్కూల్ ఎండి ఫజల్ ఉర్ రెహ్మాన్‌తో పాటు పలువురు ట్రాఫిక్ పోలీసు అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

## అక్టోబరు 4నుంచి ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్

**హైదరాబాద్,సెప్టెంబరు 4,ప్రభాతవార్త:**
భారత్‌లో అతిపెద్దమల్టీస్పోర్ట్స్ స్కూల్ ప్లాట్‌ఫామ్ స్పోర్ట్స్ ఫర్ ఆల్ (ఎస్ఎఫ్ఏ) కొత్త ఎడిషన్ ప్రక టించింది. ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ 2024- 25 గానూ పోటీలను అక్టోబర్ 4న ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. ఈమేరకు నగరంలో జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఏ వ్యవస్థాపక సభ్యులు రాజాస్ జోషి వివరాలు వెల్లడించారు. దేశంలోని 10నగరాల్లో జరిగే ఈమెగా ఈవెం ట్‌లో 7వేలకుపైగా దేశంలోని అత్యుత్తమ పాఠ శాలల నుంచి లక్షా 50వేలమంది క్రీడాకారులు పోటీపడనున్నట్లు తెలిపారు. ఈపోటీలు 10నగరాల్లో 31క్రీడాంశాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. తొమ్మిదేళ్ల ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ రిత్రలో తొలిసారి నాగాలాండ్ (దిమాపూర్) లోనూ పోటీలు నిర్వహిస్తున్నామని ఇప్పటివరకు హైదరాబాద్, ఉత్తరాఖండ్, పూణే, ఢీల్లీ, బెంగ ళూరు , ఇండోర్, అహ్మదాబాద్, జైపూర్‌లలో పోటీలు జరిగాయన్నారు. 2024పోటీలు ఉత్త రాఖండ్‌లో మొదలవుతాయని ఆతర్వాత డిసెంబర్ 1నుంచి 16 తేదీల్లో జైపూర్ వేదికగా ఫైనల్ ఛాంపియన్‌షిప్ జరుగుతుందన్నారు. ఈ పోటీల ద్వారా దేశవ్యాప్తంగా అట్టడుగు స్థాయి లోని క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని ఇప్పటికే 7వేల పాఠశాలలకు చెందిన 3.5లక్షల మంది యువ క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకున్నారని పేర్కొన్నారు.



నగరంలో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్



రాంపూర్ అంగాన్‌వాడీ కేంద్రంలో చిన్నారులను తూకం చేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి

## పోషణ మాసం.. ఆరోగ్య రక్షణే లక్ష్యం

### ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి,

**కోట్‌పల్లి,సెప్టెంబరు 04, ప్రభాతవార్త;** పోషన మాసంలో భాగంగా కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని అంగాన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ,బాలింతలు చిన్నారులతో పోషణలతో కూడిన ఆహార పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా అమె మాట్లాడుతూ. మాతా శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు కెళ్తోందన్నారు. ఇందుకోసం ప్రతి సంవత్సరం పోషణ్ అభియాన్ పేరిట మాసోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. ఐసీడీఎస్ అధ్వర్యంలో సెప్టెంబరు మొదటి వారం నుంచి చివరి వారం వరకు పోషణ మాస కార్యక్రమం నిర్వహించి గర్బిణీ స్త్రీలు, బాలింతలకు , పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. అప్పుడే పుట్టే బిడ్డ , మరియు ఎదిగే శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అమె పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో అంగాన్‌వాడీ కార్యకర్తలు, తలారి వినోద, కొ్రికే సూర్యకళ, ఏఎన్‌యం, అంజలి, ఆశా వర్కర్లు గర్భిణీ, బాలింతలు, తదితరులు పాల్గోన్నారు.

## పేదోడి వైద్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా

### ఎన్నారం, మాజీ సర్పంచు శ్రీనివాస్



సీఎం ఆర్ఎఫ్ కింద మంజూరైన లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న చేస్తున్న ఎన్నారం మాజీ సర్పంచు శ్రీనివాస్

**కోట్‌పల్లి , సెప్టెంబరు 04,ప్రభాతవార్త;** పేదోడి వైద్యానికి సీఎం ఆర్ ఎఫ్ భరోసా ఇస్తుందని ఎన్నారం మాజీ సర్పంచు శ్రీనివాస్ అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్నారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సభాపతి వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్ అదేశాల మేరకు గ్రామంలోని కావలి అరుణ, మంగళి మహేష్, ఇందోల్ రాములు,లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అంజయ్య, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, పి, వెంకట్‌రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, క్రిష్ణరెడ్డి, మల్లేశం, ఇందూర్ అశోక్, అంతప్ప, కావలి రవి, రాజు, యూసుఫ్‌బాబా, గోపాల్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, తిరుమలయ్య, జైపాల్, శ్రీనివాస్, పాండు, తదితరులు పాల్గోన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా అధికారులు



గౌరిపల్లిలో జొన్న పంటలను పరిశీస్తున్న జిల్లా వ్యసాయం అదికారి నరసింహారావు

**తలకొండపల్లి, సెప్టెంబరు 04,ప్రభాతవార్త;** దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు ఇటీవల ఎడతెరిపి లేని వర్షానికి రైతులు వేసుకున్న పంటలు దెబ్బతినడంతో తలకొండపల్లి మండలంలో బుధవారం జిల్లావ్యసాయం అధికారులు సందర్శించారు. మండల పరిధిలోని గౌరుపల్లి గ్రామంలోగల రైతులు వేసుకున్న జొన్న, మొక్కజొన్న, పత్తి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జొన్న పంటలకు వర్షం ఏకదాటిగా కురువడంవల్ల వర్షం తగ్గిన తర్వాత 19.19.19 ఫోలీమాల్ మందును లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో నష్టం పోయిన రైతుల పంటల వివరాలను సేకరిస్తున్నట్లు ఆన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిలక్ష్మి మండల వ్యవసాయ అదికారి రేణుక చక్రవర్తిని ఏఈవో శ్రీధర్ మాజీ సర్పంచ్ అనురాధ నరేందర్‌గౌడ్‌తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కార్యదర్శిపై ఎంపిడివోకు ఫిర్యాదు



**తలకొండపల్లి, సెప్టెంబరు 04,ప్రభాతవార్త;** గడ్డమిది తండా గ్రామ పంచాయతీకి చెందిన గ్రామ సెక్రెటరీ రాణి తండాలో నెలకొన్న సమస్యలపై తెలియజేయలనుకున్న ఆమె విధులకు సరిగా హాజరు కాక పోవడంతో ఇచ్చిన మొబైల్ నెంబర్‌కు ఎన్ని సార్లుకాల్ చేసినా స్వచ్ఆఫ్ రావడం జరుగుతుందంది. శనివారం రోజున కురిసిన భారీ వర్షానికి భాణావత్ లక్ష్మణ్ నాయక్ తండ్రి బుగ్గ్యా ఇల్లు కులడం జరిగింది. భారీ వర్షాల కారణంగా తండావాసలు అనేక ఇబ్బందలు ఎదుర్కొన్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ తండాకు రాకపోవడంతో ఎన్ని సార్లు ఫోన్‌చేసినా స్వీచ్ ఆఫ్ రావడం జరిగిందని వాట్సాఫ్ కాల్స్ చేయగా ఒక్కసారి ఫోన్‌లిఫ్ట్ చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి రాణి ఇష్టం ఉన్నప్పుడు విధులకు హారవుతాను ఎవరికి చెప్పుకుంటోరో చెప్పు కోండి అంటూ సంధానం ఇవ్వగా తాముపై అధికారులను ఆశ్రయిస్తాం అనగా మీ ఇష్టం విచ్చిన వాళ్ల దగ్గరికి కాంప్లేంట్ చేసుకోండి అంటూ ఫోన్ కట్ చేయడం జరిగిందని తండా వాసులు వాపోతున్నారు. కార్యదర్శి తీరుపై ఎంపిడివోకు ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. లీ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్ బాణవత్ శ్రీరామ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### మూడు వినూత్న పంట రక్షణ పరిష్కారాలు

అగ్రికల్చర్ సైన్సెస్ కంపెనీ అయిన ఎఫ్ఎంసి కార్పొరేషన్ భారత దేశంలో మూడు అత్యాధునిక పంటల రక్షణ పరిష్కారాలను విడుదల చేస్తున్నట్లు ప్రటకటించింది. కొత్త హెర్బిసైడు అండ్ శిలీం ద్ర సంహారిణి ఎఫ్ఎంసి ప్రస్తు బలమైన పురుగుమందుల ఫోర్ట్‌ఫోలియోను సంపూర్ణం చేస్తుంది.

### ఐసిఐసిఐ ఫ్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆస్తులు

ఐసిఐసిఐ ప్రుడున్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కోలిమిటెడ్ తమ నిర్వ హణలో ఆస్తులు అసెట్స్ అండర్ మేనేజ్మెంట్ పరంగా రూ.3లక్షల కోట్లను దాటే ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. జూలై 31 నాటికి కంపెనీ ఏయుఎం రూ.3.14లక్షల కోట్లుగా ఉంది.



ఎంఎంసి వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న గజ్జి రామకృష్ణ

## ఇంబ్రహీంపట్నం ఎఎంసి వైస్ చైర్మన్‌గా అవకాశం ఇవ్వండి : గజ్జి రామకృష్ణ

**యాచారం సెప్టెంబర్4,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా తనకు అవకాశం ఇవ్వాలని యాచారం మాజీ వైస్ ఎంపిపి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జి రామకృష్ణ యాదవ్ స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గజ్జి రామకృష్ణ మాట్లాడుతూ...గతంలో వైస్ ఎంపిపిగా,ఇంచార్జీ ఎంపిపిగా పనిచేసిన అనుభవం ఉందని,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని పేర్కొన్నారు.కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్ ప్రభు త్వం హయాంలో గుర్తింపు తప్పక ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి, నల్లవెల్లి ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదెడ్ల వెంకట్ రెడ్డి,రాజిరెడ్డి,గిరమోని రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే,నిరంజన్ రెడ్డి,పట్నం చైర్మన్ స్రవంతి,సీనియర్ నాయకులు లిక్కి శ్రీనివాస్ రెడ్డి

**యాచారం సెప్టెంబరు4,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 24 మంది పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారాక్ చెక్కులను ఇబ్రహీంపట్నం క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు ,మాజీ వైస్ ఎంపిపి కోడవకంటి శ్రీనివాస్ రెడ్డి,రామకృష్ణ,మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్,లిక్కి శ్రీనివాస్ రెడ్డి, లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

## వినాయక మండప నిర్వాహకులకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు

**యాచారం సెప్టెంబరు4,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలో గురువారం వినాయక మండప నిర్వాహకులతో పోలీసు,మండల పరిషత్ ప్రత్యేక అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యాచారం మండల ప్రత్యేక అధికారి పద్మజారమణి,ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు,ఎంపిడివో నరేందర్ రెడినడ,సిఐ శంకర్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు నియమాలపై చర్చించారు.యాచారం మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలో ఉన్న ఆయా గ్రామాలలో నిర్వాహకులకు ఆహ్వానించి అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు.ఏర్పాట్లలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచన చేశారు.సమన్వయంతో సమిష్టిగా సమాజంలో ఐక్యత కోసం మన సాంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఈ కార్యక్రమం చేపడతారని అందుకు అనుగుణంగా అందరూ మెలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ ప్రతినిధులు, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,వార్డు సభ్యులు,యువజన సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి



పత్తిపంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

**కొడంగల్,సెప్టెంబర్ 4ప్రభాతవార్త**

ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు పంటల సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ వ్యవసాయాధికారి బి.మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొడంగల్ మండల పరిధిలోని టేకుల్‌కోడ్,రుద్రారం గ్రామాల్లో వ్యవసాయ సహాయ సంచాలకులు కె.శంకర్ రాథోడ్‌తో కలిసి ఆయా గ్రామాల్లోని పత్తి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతు అధిక వర్షాలకు రైతులు తగు జాగ్రత్తలు వహించాలని పలు సూచనలు చేశారు.

ఆదివారం అధిక వర్షాలు కురిసినందున వరి పొలాలు,మొక్కజొన్న,పత్తి చేలల్లో మొక్కల సాళ్ళ మద్య నీరు నిలువకుండా బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అధిక వర్షాల వల్ల పత్తి మొక్కలు పసుపు రంగులోకి మారే అవకాశం ఉందని,దీనిని అధిగమించడానికి మొక్క వయస్సును బట్టి 10 గ్రాములు పోటాషియం నైట్రేట్ లేదా 19,19,19 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల పోటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలన్నారు.అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేరుకుళ్ళు తెగులు సోకడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.దీని నివారణకు మూడు గ్రాముల కాపర్ అక్సీ క్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండజిమ్ లీటర్ నీటికి కలిపి ఆ ద్రవణాన్ని తెగులు సోకిన మొక్కల పొదల నేలపై వారం వ్యవధిలో రెండు సార్లు పోయాలన్నారు.పత్తి పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.కార్యక్రమంలో ఏఈఓలు శ్రీపతిరెడ్డి,ఇస్సాక్,దేవేందర్,రాజు రాథోడ్,పావని,వసీమ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ అశోక్

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### రూరల్ సిఐ అశోక్

**పెద్దేముల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తాండూరు రూరల్ సిఐ అశోక్ హెచ్చరించారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఎస్ఐ గిరి అధ్వర్యంలో బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వివిధ పార్టీల నాయకుల, స్వచ్ఛంద సంస్థల నిర్వా హకులతో శాంతి కమిటి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ మాట్లాడుతూ ఎవరు కూడాచట్టాలను అతిక్రమించకుండ సంయమనం పాటించాలని అన్నారు. వినాయక చవితి పండుగను శాంతి యుతంగా జరుపుకునేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. మండపాల వద్ద డిజే సౌండ్‌లకు అనుమ తిలేదని, గణేష్ ఉత్సవ కమిటిలు మండపాలను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసుకునే విద్యుత్ సరఫరా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారా యన్‌రెడ్డి, మాజీ యంపిటిసి విద్యాసాగర్, కాంగ్రెస్‌పార్టీజిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, సీనియర్ నాయకులు నరేష్‌రెడ్డి, శిబ్లి, ఆనందచారీ, రామునాయక్, నాగిరెడ్డి, రఫీక్ తదితరు లు పాల్గొన్నారు.

## చేయి..చేయి కలుపుదాం..

### కళాశాలను బాగు చేసుకుందాం.. కాంగ్రెస్ నేతల పిలుపు



షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 04) :** గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, పార్లమెంటరీ యువ నాయకుడు పురుషోత్తంరెడ్డి, యువ నాయకుడు లింగారెడ్డిగూడ అశోక్, రాయికల్ శ్రీను, నరేష్ పిలుపునిచ్చారు. గురుపూజోత్సవ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రభుత్వ కళాశాలలో సకల హంగులతో కూడిన నూతన భవనం ఏర్పాటు కోసం విరాళాల సేకరణ కార్యక్రమం ఉంటుందని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి మేధావులు, మీడియా ప్రతినిధులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, సమాజ సేవకులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. ఒక మంచి కార్యక్రమం కోసం చేయి చేయి కలుపుతూ ముందుకు పోదామని.. మన కళాశాలను మనమే బాగు చేసుకుందామమని వారు పిలుపునిచ్చారు.

## పెద్దేముల్ మండల నూతన ఓటరు జాబితా తయారు : యంపిడిఓ

**పెద్దేముల్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల నూతన ఓటరు జాబితా తయారు చేసినట్లు యంపిడిఓ జర్నప్ప తెలిపారు .ఈ సందర్బంగా యంపిడిఓ జర్నప్ప మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం 37 గ్రామపంచాయతీలు ఉన్నాయని, కొత్త గ్రామ పంచాయతీగా తింసాన్‌పల్లి ఏర్పాటు కావడంపై మొత్తము 38 గ్రామపంచాయతీలకు గాను ఓటర్ల సంఖ్య 39860, వార్డుల సంఖ్య 308 ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆమోదంతో నూతన ఓటరు లిస్టును ఈ నెల 6న గ్రామపంచాయతీ కార్యాలయాలలోప్రచురింపబడతాయని అన్నారు.ఓటరు లిస్టులో ఏవైన అభ్యంతరాలు ఉన్నచో ఈ నెల 7 నుంచి 13 తేది వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయనిఅన్నారు. స్వీకరించిన అభ్యంతరాలు ఈ నెల 19వ తేది వరకు డిపిఓచే పరిష్కరించబడతాయని అన్నారు. ఓటరు లిస్టు తుది జాబితా ఈ నెల 21 తేదిన ప్రచురితం చేయబడుతాయని తెలిపారు.

## మూడు గ్రామాలను విలీనం చేయడంపట్ల అభినందనల వెల్లువ



మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జీ వజ్రేశ్ యాదవ్‌ను కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపిన అవుశాపూర్, అంకుశాపూర్ గ్రామస్తులు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త:** మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, మాదారం గ్రామాలను ఘట్‌కేసర్ మున్సిపాల్టిలో విలీనం చేసినందుకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్‌ను ఆయా గ్రామాల నాయకులు కలిసి శాలువా కప్పి స త్కరించి అభినందనలు తెలిపారు. మండలంలోని మూడు గ్రామాలను ఇతర జిల్లాలో కలిపేందుకు అధికారులు యత్నించగా ఆయా గ్రామాల నాయకులు పార్టీలకు అతీతంగా కలిసి కట్టుగా ఉద్యమించారు. తమ గ్రామాలను ఘట్‌కేసర్ మున్సిపల్‌లో కలిపేందుకు కృషి చేసిన కాంగ్రెస్ నాయకుడు నియోజకవర్గ ఇంఛార్జీ వజ్రేశ్‌యాదవ్‌ను ఆయా గ్రామాల నాయకులు పార్టీలకు అతీతంగా అభినందనలు తెలిపారు. వజ్రేశ్ యాదవ్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు కె. మాధవారెడ్డి, వామన్ రెడ్డి, అర్ధబుచ్చిరెడ్డి, సల్మాన్ ఖాన్, డొంకెని శంకర్ గౌడ్,పన్నాల మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, డొంకెని బిక్షపతి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ఎలుసాని అయిలయ్య యాదవ్, బొడికె శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## ప్రశాంత వాతావరణంలో పడుగలు జరుపుకోవాలి

### డిఎస్పి శ్రీవావాస్‌రెడ్డి

**ధారూర్, సెప్టెంబర్ 4ప్రభాతవార్త** వినాయచవితి మిలాద్ ఉన్‌నబి పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వికారాబాద్ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి సిఐ రామకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటు ఉత్సవాల నిర్వహణకు పోలీస్‌స్టేషన్లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలు సూచించారు.వెబ్సైట్లో పూర్తి వివరాలను నమోదు చేసి పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలని తెలిపారు. వినాయ కచవితి ఉత్సవాలలో నిబంధనలు పాటించాలని కోరారు. నిమజ్జన ఊరేగింపులో డిజేలకు అనుమతులు లేవని అందుకు ప్రజలు సహక రించాలని అన్నారు





సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్న సిఐ రామకృష్ణ తదితర అదికారులు





ఆమనగల్లులో జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల్లో ప్రతిజ్ఞ చేస్తున్న నిర్వహకులు

## నేత్రదానంపై అవగాహన సదస్సు

**ఆమనగల్లు, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** సమాజంలో నెలకొన్న అపోహాలను వీడనాడి ప్రతిఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలని లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షులు ఎన్‌పీసీబీ డైరెక్టర్ డాక్టర్ మోతిలాల్‌నాయక్ అన్నారు. నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు భాగ్యం కల్పించవచ్చని, వారి చీకటి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని ఆయన పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం 39వ జాతీయ నేత్రదానం పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు పి. లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన, ర్యాలీ, వ్యాసరచన వంటి వాటిని నిర్వహించారు. ఈసందర్భంగా అవగా హన సదస్సులో వక్తలు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవలను కొనియాడుతూ సమాజ హితం కోసం లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో ఉచితంగా సేవలందిస్తుందన్నారు. నేత్రదానం పట్ల సమాజాన్ని చైతన్యం చేయవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ మెండేటి చంద్రశేఖర్‌గుప్త, పీఆర్ఓ పాష, ఎంగలి బాలకృష్ణ, జూలూరి రమేశ్, కొండల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫరీక్షిత్‌నరేంద్ర, ప్రధానోపాధ్యాయుడు పాండు, పలు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## చురుకుగా సాగుతున్న రుణమాఫీ సర్వే



సర్వేలో రైతుల వివరాలను నమోదు చేసుకుంటున్న వ్యవసాయాధికారులు

**ఆమనగల్లు, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల పరిధిలోని పోలెపల్లి, కొత్తకుంటతండా గ్రామాల్లో బుధవారం వ్యవసాయాధికారులు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ సర్వేని నిర్వహించారు. ఏఓ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో పర్యటించి రుణమాఫీకి అర్హత కల్గిన రైతుల నుండి కుటుంబ నిర్ధారణ సర్వే వివరాలను సేకరించారు. బ్యాంక్‌లో తీసుకున్న రుణం, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకుని పాసుపుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ప్రభావతి, నికిత, భూదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తండాల్లో విస్తృతంగా పర్యటించిన ఎంపీడీఓ



శంకర్‌కొండతండా వద్ద పల్లె ప్రకృతిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ కుసుమ మాధురి

**ఆమనగల్లు, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల పరిధిలోని పలు తండాలలో బుధవారం స్థానిక ఎంపీడీఓ కుసుమ మాధురి విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని మేడిగడ్డ, శంకర్‌కొండ, సామాయిపల్లి, దయ్యాలబోడుతండాలో పర్యటించి, అక్కడి నర్సరీలు, పశువుల పాకలను పరిశీలించి నిర్వహకులకు పలు సలహాలు, సూచనలను అందజేశారు. అలాగే దయ్యాల బోడు తండాలో వాటర్ ట్యాంక్ వద్ద త్రాగునీటి నాణ్యతను పరిశీలించారు. అనంతరం శంకర్‌కొండతండాలో వర్షపు నీరు అధికంగా ఉండడంతో ముందు జాగ్రత్త చర్యగా అక్కడ బ్లీచింగ్ ఫౌండర్ పిచికారి, పారిశుద్ధ చర్యలు చేయించాలని సెక్రటరీ విజయను ఆదేశించారు. శంకర్‌కొండతండాలో ఎంపికైన అమ్మఆదర్శ పాఠశాలకు రూ. 50వేలు నిధులు మంజూరు చేయగా అట్టి నిధులతో ఏఏ పనులు చేయాలో వివరించినట్లు అధికారి కుసుమ మాధురి తెలిపారు. అక్కడే ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. అలాగే పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. హరితహారం క్రింద గతంలో నాటిన మొక్కలలో కార్బెన్ రేటింగ్ చేపట్టి గ్రామపంచాయతీలకు నిధులు రానున్న నేపథ్యంలో మొక్కల సర్వే చేపట్టనున్నట్లు ఆమె వివరించారు. ఏపీఎం మాధవరెడ్డి, టీఏ జయమ్మ, పంచాయతీ సెక్రటరీ విజయ, రవిందర్, మేట్‌లు తదితరులు ఉన్నారు.

## కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయిస్తున్నాం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** భారీవర్షాలు, ఈదురుగాలులకు వంగిపోయిన కరెంట్ స్తంభాలను పునరుద్ధరించేందుకు విద్యుత్ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాదవ్ తెలిపారు. 16వ వార్డులోని బాలాజీనగర్‌లో మంగళవారం వర్షాలకు వంగిపోయిన కరెంట్ స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయించారు. విద్యుత్ స్తంభాలు వంగిపోయినా, విరిగినా వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా పునరుద్ధరణ పనులు చేయిస్తున్నామని ఆమె తెలిపారు. కొండాపూర్, మాధవరెడ్డి వంతెన రోడ్డులో ప్రైమ్‌లాండ్ రోడ్డు పక్కన వంగిపోయిన స్తంభాలను తొలగించి రెండు కొత్త స్తంభాలను వేయించామని తెలిపారు.

## మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగాలి

### సెర్ప్‌సిఈవో దివ్యదేవారాజన్



**కేశంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో దివ్య దేవారాజన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తులవానిగడ్డ గ్రామంలో స్వాతి మహిళా సంఘం సభ్యులతో చర్చించి మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను ఇలాంటి పనులకు ఉపయోగిస్తున్నారని సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అందుకు మహిళా సంఘాల సభ్యులు కొంత మంది పరిశ్రమలను నెలకొల్పామని, మరికొందరు హోటళ్ల నడిపించుకుంటున్నామని, మరి కొందరు బట్టల వ్యాపారాలు చేసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని దివ్యాగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.అక్క మానసిక దివ్యాగుల యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత ఎంపిడివో రవిచంద్రకుమార్ రెడ్డి ఎంపివో కిష్టయ్య ప్రాజెక్టు మేజేజర్ రవీందర్ డిపిఎంలు బాల్‌రాజ్ స్వర్ణలత నరసింహా ఏపిఎం భగవంతు జిల్లా సమైక్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ఎఫ్‌పిసి చైర్మన్ విజయ యాదగిరి నరసింహ కృష్ణ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ చైర్మన్‌పై పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్‌రెడ్డిపై పోచారం ఐటీ కారిడార్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ మిరాలం కుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో మట్టిపోసి బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేసినందుకు ఇరిగేషన్ ఏఈ పరమేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చైర్మన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకుడు మరొకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.



## వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**పరిగి, సెప్టెంబర్ 4(ప్రభాతవార్త** పరిగి అంటేనే పీస్ అని పరిగిలో మంచి వాతావరణం ఉంటుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ సత్యనారాయణ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో వినాయక ఉత్సవాల సందర్భంగా పరిగి పోలీస్ శాఖ అధ్వర్యంలో బుధవారం శాంతిసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా వికారాబాద్ జిల్లా ఎస్పీ నారా యణరెడ్డి హాజరై మాట్లాడారు. వినాయక ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వినాయక ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అక్కడ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు పార్టీల నాయకులు వివిధ శాఖలకు చెందిన అధికారులు, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలలించిన వ్యవసాయ అధికారులు



ఎల్కగూడ గ్రామంలో పత్తి పంటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 04,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో బుదవారం వ్యవసాయ అధికారులు పర్యటించారు. మండలంలోని పెద్ద ఎల్కిచర్ల, అల్కగూడ గ్రామాల్లో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి మట్లాడుతూ మండలంలో దాదాపు 150 ఎకరాలకు పత్తి పంట వర్షానికి దెబ్బతిన్నట్లు వివరించారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు పత్తి, మొక్కజోన్న పంటలకు వాడాల్సిన మందులను రైతులకు వివరించారు. రైతులు తాము పండించిన పంటల వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసి సూచనలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గౌరిప్రియ, రైతులు వెంకటనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి నిల్వలు ఉంచరాదు



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి వెంక్యానాయక్

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 04,(ప్రభాతవార్త):** గ్రామాలలోని ప్రజలు తమ ఇంటి పరిసరాలలో ఎలాంటి నీటి నిల్వలు ఉంచరాదని జిల్లెడు చౌదరిగూడ మండల ప్రత్యేక అధికారి వెంక్యానాయక్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని రైతువేదిలో సిజనల్ వ్యాదుల పట్ల ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్య పనులు చేపట్టాలని అన్నారు. గ్రామ ప్రజలకు దోమల నివారణ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగ ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరి చేరవని అన్నారు. ఇళ్లలో గల చిన్న నీటి గుంటలో దోమలు చేరడం వల్లన డెంగ్యూ వ్యాది వచ్చే అవకాశం ఉందని అన్నారు. పెద్ద నీటి గుంటలలో గల దోమలు కాటేస్తే మలేరియా వచ్చే అవకాశాలు ఉన్నట్లు ఆయన పెర్కోన్నారు. సంబంధిత డాక్టర్ల సూచనల మేరకు పరిసరాలు పరిశుభ్రంగ ఉంచుకుని ప్రజలు రోగాల బారిన పడకుండ చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీన్‌కుమార్, తహసీల్దారు జగదీశ్వర్, ఎంపిఓ హన్మంతోరెడ్డి, ఏపిఎం నర్సింహా, డాక్టర్ అమృతజోషప్ తదితరులు ఉన్నారు.

## పోచారం మున్సిపల్ కమిషనర్‌గా వీరా రెడ్డి నియమాకం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ కమిషనర్‌గా కె. వీరారెడ్డి నియమితులైనట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఇటీవల కమిషనర్‌గా పనిచేసిన వేమన రెడ్డి పదవి విరమణ పొందడంతో నూతనంగా కమిషనర్‌గా వీరారెడ్డిని నియమించినట్లు అధికారులు తెలిపారు. నూతన కమిషనర్ వీరారెడ్డి బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టినట్లు మున్సిపల్ సిబ్బంది తెలిపారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీకి వినతి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చైర్మన్ బి. కొండల్ రెడ్డి నగరంలోని హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీ. కె. అశోక్‌రెడ్డిని బుధవారం కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఖైరతాబాద్‌లోని వాటర్ వర్క్స్ కార్యాలయానికి చైర్మన్ కౌన్సిలర్లతో కలిసి వెళ్లి పోచారం మున్సిపల్‌లోని నారపల్లి, ఇస్మాయిల్ ఖాన్‌గూడ, యంనంపేట్, అన్నోజిగూడ తదితర ప్రాంతాలకు మిక్స్‌డ్ వాటర్ సరఫరా చేస్తున్నందున నల్లా బిల్లులు రద్దు చేయాలని వాటర్ వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. పోచారం మున్సిపల్‌కు సరిపడా తాగునీటిని సరఫరా చేయాలని కోరినట్లు తెలిపారు. మున్సిపల్‌లోని ఆయా వార్డుల్లో కొత్త పైపులైన్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. వాటర్ వర్క్స్ ఎండీని కలిసిన వారిలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, చింతల రాజశేఖర్, నాయకులు నర్రీ కాశీనాథ్ తదితరులున్నారు.

## ఓపెన్ డిగ్రీ ప్రవేశాల దరఖాస్తుల గడువు పొడగింపు

**షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) :** డాక్టర్ బీఆర్ అంబెద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు ఈనెల 30వ తేది వరకు పొడిగించడం జరిగిందని స్థానిక స్టేడీ సెంటర్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎల్.కమల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా మరింత సమాచారం కోసం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్టేడి సెంటర్‌లో సంప్రదించవచ్చని ఆమె తెలిపారు. అందివచ్చిన అవకాశాన్ని విద్యార్థినివిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.

### ఇండియాలో గణేష చతుర్థి స్టోర్

తమ గణేష చతుర్థి ప్రారంభోత్సవంతో పండగల గంట మోగించిన అమెజాన్ ఇండియా విస్తృత శ్రేణి ఉత్పత్తులు మరియు డీల్స్‌ను అం ది స్తూ భారతదేశం వ్యాప్తంగా వేడుకల తయారీలను నిరంతరంగా మరియు ఆనందకరంగా చేసింది.

# శంకరుడి భగీరథ ప్రయత్నం..!

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన ప్రణాళిక నీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉంది

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 04) :** భగీరథుడు గంగను భూమికి తీసుకువచ్చిన మహాముని నీటి కోసం నాటి నుండి నేటి వరకు ఎందరో రాజులు తమ రాజ్యాలు నీటి వనరులను స్థాపించారు. ఎవరికితోచిన ప్రణాళిక వారు సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం నీటిని కరువు ఏర్పడకుండా మన చేతిలో ఉన్న చిన్న అవకాశాలను కూడా వదలకూడదన్న సంకల్పంతో ఇంకుడు గుంతల కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఉండాలన్న కృత నిశ్చయంతో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో మున్సిపాలిటీని జాగృతం చేస్తున్నారు. అవసరమైతే ఇంకుడు గుంత ఉంటే తప్ప ఇంటి పర్మిషన్ లభించదన్న కఠిన నిబంధన కూడా పెట్టేందుకు మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృతి చేస్తుండడం విశేషం. భూమిపై ఉన్న ప్రాణికోటికి నీరే జీవనాధానం..అలాంటి నీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉంది. ప్రతి ఇంట్లో నిత్యం దైనందిన కార్యక్రమాలు, అవసరాలకు ఉపయోగించే నీటి కన్నా వృధాగా పోయే నీరే ఎక్కువ. ఈ క్రమంలో వృధా నీటిని ఒక చోటికి చేర్చితే భవిష్యత్ తరాలకు నీటి సమస్య తలెత్తకుండా ఉంటుందని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. వారి సూచన, సలహాలు శిరోధార్యంగా భావిస్తూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భవిష్యత్తులో రానున్న నీటి సమస్యను ఎదుర్కొనేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాల్సి ఉంటుందనే ప్రచారం చేయబోతున్నారు. ఇంకుడుగుంతలు నిర్మించుకున్న కుటుంబాలకు గతంలో ప్రభుత్వం ఉపాధిహామీ పథకంలో ఆర్థిక సాయం అందిస్తున్న దాఖలాలు లేకపోలేదు. ప్రభుత్వ ప్రోత్సాహంతో గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు గతంలో జోరుగా కొనసాగాయి. ప్రతి వర్షపు బొట్టును ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తే పెద్ద మొత్తంలో భూగర్భ జలాలు పెరుగుతాయని, వరుస కరువులో కూడా బావులు, బోర్లలో నీరు లభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎమ్మెల్యే శంకర్ చెబుతున్నారు. ఈ ప్రాంతాల్లో కనీసం ఐదు వందల నుంచి వెయ్యి అడుగుల లోతు వరకు బోర్లు వేస్తున్నా నీటి చుక్క కనిపించని పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమస్యను అధిగమించేందుకు ప్రతి ఇంట్లో విధంగా ఇంకుడు గుంత ఉండాల్సిందే అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అంటున్నారు.

## రోడ్డుపైన చెత్త డంపింగ్‌తో అపరిశుభ్రత

-అధికారుల అలసత్వం..పొంచి ఉన్న రోగాలు



చౌదరిగూడ రోడ్డులో చెత్తను పారేసిన దృశ్యం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో చెత్త డంపింగ్‌తో అపరిశుభ్రత నెలకొంది. జోడిమెట్ల నుంచి చౌదరిగూడ రోడ్డు పక్కన వైకుంఠధామం ఎదురుగా ఇష్టానుసారంగా చెత్తను వేస్తుండంతో చెత్త పేరుకు పోయి దుర్వాసన వస్తున్నది. అధికారులు, సిబ్బంది పారిశుద్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. రోడ్డుపైన చెత్త వేస్తున్నా ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని, కుక్కలు, పందులు చేరి చెత్తను రోడ్డుపై లాగుతూ అపరిశుభ్రతను కల్గ జేస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారి డీపీఓ వెంకన్న ప్రత్యేకాధికారిగా ఉన్న చౌదరిగూడలో పారిశుద్యం అస్తవ్యస్థంగా మారడం గమనార్హం. ఇకనైనా వర్షాకాలంలో చెత్తను శు భ్రం చేసి అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# భారీవర్షాలకు కాలనీలు జలమయం..ప్రజల అవస్థలు

-ఘట్‌కేసర్‌లో 8.6 సెం.మీ వర్షపాతం

-అధికారుల పరిశీలన..నాలా పునరుద్దరించాలి



వెంకటాపూర్ అరుంధతికాలనీలో వరదనీటి దృశ్యం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఘట్‌కేసర్ మండలంలో 8.6 సెం.మీ.వర్ష పాతం నమోదు అయ్యింది. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, ఎదులాబాద్, ఘణాపూర్, చౌదరిగూడ, వెంకటాపూర్ పంచాయతీల్లోని కాలనీల్లో వర్షం నీరు చేరి జనాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చెరువులు వరదనీటితో నిండుతున్నాయి. ఘట్‌కేసర్‌లో ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదతో ఎరుమల్లెవాగు పారుతూ ఎదులాబాద్ లక్ష్మి నారాయణ చెరువులో చేరగా చెరువు నిండి అలుగు పారుతున్నది. స్థానిక నాయకులు అలుగు వద్ద గంగమ్మ తల్లికి పూజలు చేశారు. మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి పలు కాలనీల్లో వరదనీరు చేరింది. వెంకటాపూర్‌లోని అరుంధతికాలనీలో పై నుంచి వచ్చిన వరద నీరు వాగును తలపించేలా పారుతుంది. కాలనీలో వరద నీరు పారే నాలా లేకపోగా కల్వర్టు నిర్మాణం కూడా చేయకపోవడంతో సిమెంట్‌రోడ్డుపై వరదనీరు ప్రవహిస్తున్నది. దీంతో పలు ఇళ్ల ముందు బురదనీటితో ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ప్రతిసారి వర్షం పడినప్పుడల్లా జోడిమెట్ల, వెంకటేశ్వర, మంసానికాలనీ, వైభన్‌కాలనీలను వరదనీరు పెద్దఎత్తున దిగువన ఉన్న అరుంధతి కాలనీ మీదుగా నాడెంచెరువులోకి చేరుతుంది. కాలనీలో పలు చోట్ల వరదనీరు చేరి జనాలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బుధవారం ఘట్‌కేసర్ ఎంపిడిఓ ఎల్.గీతారెడ్డి, ఎంపిఓ రవి, ఇరిగేషన్ ఏఈ పరమేశ్, పంచాయతీ కార్యదర్శి శశికుమార్‌లు అరుంధతి కాలనీలో వరదనీటి పరిస్థితిని పరిశీలించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గతంలో వరద పారే నాలాను తిరిగి ఏర్పాటు చేస్తే తమకు వరద సమస్య తీరుతుందని, అధికారులు ఒక్క కల్వర్టు కూడా నిర్మించలేదని, తక్కువ సామర్థ్యం కల డ్రైనేజీ నిర్మించారని స్థానికులు వాపోయారు.

## వినాయక చవితి పండగపై అపోహ వద్దు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 04) :** షాద్‌నగర్ పట్టణ ప్రజలకు వినాయక చవితి పండగపై చాలా అపోహలు ఉన్నాయని, దానికి అనుగుణంగా వినాయక చవితిని ఈనెల 7వ తేదీన శనివారం రోజున పండగను జరుపుకోవాలని రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సేవా సమాఖ్య ఉపాధ్యక్షులు రవిశర్మ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కొల్చారంలో శాంతి కమిటీ సమావేశం

**కొల్చారం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవాలతో పాటు నిమర్జనాన్ని భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కొల్చారం ఎస్ఐ మహమ్మద్‌గౌస్ అన్నారు. బుధవారం కొల్చారం గ్రామంలోని బాబా గార్డెన్స్‌లో పోలీస్ శాఖ అధ్వర్యంలో వినాయక చవితి పర్వదిన వేడుకలు పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి వినాయక మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహమ్మద్‌గౌస్ మాట్లాడుతూ వినాయక పర్వదిన వేడుకలను శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పూర్తిగా

### ఖాన్ చెరువు బుంగను పూడ్చిన గ్రామస్థులు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మండల కేంద్రం శివారులోని ఎల్క పల్లి గ్రామం వద్ద గల ఖాన్ చెరువు గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మత్తడి పోస్తుంది. దీంతో తూము వద్ద బుంగ పడటంతో గ్రామస్థులు అధికారులకు తెలిపారు. కాగా ఇరిగేషన్ శాఖ డీఈ రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం ఖాన్ చెరువు వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించి ట్రాక్టర్‌తో మట్టిని తెప్పించారు. గ్రామస్థులతో కలిసి బుంగను పూడ్చేశారు. చెరువుకు బుంగ పడి గండి పడినట్లయితే రైతులకు తీవ్ర నష్టం ఏర్పడేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అప్రమత్తమై చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంద న్నారు. సకాలంలో స్పందించడం వల్ల ప్రమాదం తప్పిందన్నారు. అలాగే తూముకు మరమ్మత్తులు చేయాలని రైతులు అధికారులను కోరారు.శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

## ఉపాధ్యాయులను తొలగించడం సరికాదు

-మాజీ ఎంపిపి అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి

**సిర్గాపూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** చాలీ చాలని జీతాలతో ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, బిసి గురుకులాల పాఠశాలల్లో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులను తొలగించడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని మాజీ ఎంపిపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బుధ వారం సిర్గాపూర్‌లో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు గెస్ట్ టీచర్లు విద్యా బోధన చేయడం మూలంగానే అన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గెస్ట్‌టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకుంటేనే విద్యార్థుల భవిష్యత్తు బంగారుబాటలో పయనిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంజీవ్‌పాటిల్, రమేష్, మైబు, పండరిపాటిల్, అంబాదాస్,కాజామియా, చందర్‌నాయక్ పాల్గొన్నారు.

## రాయిపల్లి బ్రిడ్జి మూసివేత-ఆగిన రాకపోకలు

**మనూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో మండల పరిధిలోని మంజరా వంతెనకు అటు ఇటుగాఉన్న రోడ్డు పూర్తిగా కుంగిపోవడంతో వాహనాల రాకపోకలను ఆపేశారు. నారాయణ ఖేడ్ ఆర్‌డిఓ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది, పోలీసుల బ్రిడ్జికి రెండు వైపుల అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు గుండానే జహీరా బాద్ నుంచి నారాయణఖేడ్, నిజాంబాద్ ఆర్టీసి బస్సులు నడుస్తూ ఉంటాయి. ఈదారి గుండానే ప్రజలు మెదక్ పట్టణానికి వెళుతూ ఉంటారు. వర్షాలు తగ్గి రోడ్డు మరమ్మతులు చేశాక రాకపోకలను కొనసాగిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. జహీరాబాద్ నుంచి నిజాంబాద్, నారాయణఖేడ్‌లకు వెళ్లే బస్సులను పుల్‌కుర్తి మీదుగా కొనసాగిస్తున్నామని ఆర్టీసి అధికారులు పేర్కొన్నారు. రోడ్డును మూసివేసినందున ప్రయాణీకులు అటు గుండా ప్రయాణాలు చేయవద్దని ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు.

## హామీలు అమలు చేయాలని ఉపాధ్యాయుల నిరసన

**మునిపల్లి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మినిమం పే స్కేలు ఇస్తామన్న హామిని అమలు చేయాలని టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని తాటిపల్లి కేజీబివి పాఠశాలను మండల టిపిటిఎఫ్ బాధ్యులు సందర్శించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. పాఠశాల ముందు ఉపాధ్యాయులతో కలిసి టిపిటిఎఫ్ బాధ్యులు నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల టిపిటిఎఫ్ సభ్యులు లక్ష్మణ్, గోపాల్, అశోక్, గోవర్ధన్, అమీనోద్దీన్, గోతామాలిని, ముజాఫరుద్దీన్, నవీన్, సాయిలు, శ్రీనివాస్, వినయ్ పాల్గొన్నారు.

## కోనేరు వద్ద నిమజ్జనం పనుల పరిశీలన

**రామచంద్రాపురం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రానున్న వినాయక చవితి పండగను పురస్కరించుకుని బొజ్జగణపయ్య విగ్రహాల నిమజ్జనం కొరకు రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలోని కోనేరు వద్ద కొనసాగుతున్న పనులను బుధవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. వినాయక విగ్రహాల నిమర్జనం ప్రశాంతంగా ముగిసేలా ఎవరికి వారు తమ వంతు సహకారం అందించాలని అధికారులకుకార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్, ఏఈ ప్రభు, సిబ్బంది ఉన్నారు.

## నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** నేడు(గురువారం) ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలానికి ఐదు గురు చొప్పున ఎంపికైన వారికి గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్నట్లు ఆయన తెలిపారు. నారాయణఖేడ్‌లోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో మూడు గంటలకు ఉత్తమ ఉపాధ్యాయులు హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమానికి ఆయా మండలాల్లోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే అన్నారు.

## కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో కంప్యూటర్ శిక్షణ తరగతులను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ వారు పాఠశా లలకు కంప్యూటర్లను బహుకరించడం, రెండు నెలల వరకు విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. నారాయణఖేడ్ లోని మొత్తం 51 పాఠశాలల విద్యార్థులకు తమ వంతు సహాయ సహ కారాలు అందించలని ఫౌండేషన్ బాధ్యులకు ఎమ్మెల్యే వినతి చేశారు. శిక్షకులకు అవసరమైన ఏర్పాట్లు (భోజనం, వసతి) తను చూసుకుంటానని ఎమ్మెల్యే హామి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, కౌన్సిలర్లు హనుమండ్లు, రాజేష్, రామకృష్ణ, వివేకానంద, సయ్యద్, కాంగ్రెస్ నాయకులు తహీర్, వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, ముంతాజ్‌సేట్ పాల్గొన్నారు.

## పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి :ఎస్ఐ

**వెల్దుర్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక ఎస్ఐ రాజు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించే ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. రాత్రి 10 గంటల రురువాత లౌడ్ స్పీకర్లు వాడవద్దని, మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ రోడ్లు, కాలి బాటలపైన మండపాలను ఏర్పాటు చేయవద్దన్నారు. మద్యపానం, జూదం వంటి చట్టవ్యతిరేక పనులు చేయరాదని హెచ్చరించారు. ఇరుగు పొరుగు వారికి, వృద్ధులకు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించిన నిర్వాహకులు చూసుకోవాలన్నారు. మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. నిమర్జనం సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యనరకమంలో మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్‌చందర్‌గుప్త, జమాల్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందేలా చూడండి

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందచేలా చూడాలని ఆసుపత్రి పర్యవేక్షకులు అనిల్‌కుమార్‌కు బుధవారం ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి బోధన ఆసుపత్రిగా మారడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు సంఖ్య పెరిగిందని, ఫలితంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే దుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, మందుల కొరత లేకుండా చూడాలని సూచించారు. దివ్యాంగులకు, వృద్దులకు ప్రత్యేక ఓపి కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి ఇతర రోగులకు మెరుగైన శస్త్ర చికిత్స విధానాన్ని అమలు చేయాలన్నారు. రోగులకు మెను ప్రకారం అల్పాహారం, ఆహారం అందించాలన్నారు. శుద్ది చేసిన తాగు నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అంబులెన్స్‌లు రోగులకు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.



డిసిపి రాజేష్‌కు మట్టి వినాయకున్ని అందజేస్తున్న దృశ్యం

## మట్టి వినాయకుల అందజేత

**కడ్తాల్,సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన పీస్ కమిటి సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శంషాబాద్ డిసిపి రాజేష్‌ను స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి శాలువాతో సత్కరించి మట్టి గణపతిని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ముంతాజ్‌బేగం, సిఐ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్, మాజీ జడ్పీటిసి దశరథ్‌నాయక్, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్, మాజీసర్పంచ్ వేణుగోపాల్, నరసింహయ్య, సులేమాన్, జహంగీర్‌బాబా, యువజన సంఘాల నాయకులు మహేందర్, అశోక్‌రెడ్డి, రాజు, మహేష్ పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి : డిసిపి రాజేష్



**కడ్తాల్,సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని శంషాబాద్ డిసిపి రాజేష్ సూచించారు. రానున్న వినాయక చవితి పండగ దృష్ట్యా కడ్తాల్ మండల పోలీస్, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు గణేష్ మండప నిర్వాహకులతో కడ్తాల్ మండల కేంద్రంలో ఎంబిఎ ఫంక్షన్ హాల్‌లో డిసిపి రాజేష్ సమన్వయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరగనున్న గణేష్ ఉత్సవాలకు మండప నిర్వాహకులు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు సంబంధిత శాఖల అనుమతులను పొందాలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ ముంతాజ్‌బేగం, ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్, మాజీ జడ్పీటిసి దశరథ్‌నాయక్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, వేణుగోపాల్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్, జాంగిర్‌బాబా, లక్ష్మయ్య, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పొన్నాల్ ప్రాధమిక పాఠశాలలో బదిలీ అయిన

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు..సన్మానాలు

**శామీర్‌పేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**

పొన్నాల్ ప్రాధమిక పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని ఘనంగ నిర్వహించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ ప్రాధమిక పాఠశాలలో బదిలీ అయిన హెచ్ఎం సింగం సంజీవ, ఉపాధ్యాయులు రవీంద్రచారి, పవిత్రలు బదిలీ కావటంతో పలువురు సన్మానించి సేవలను గుర్తించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ మాజీ సర్పంచు బి.సుకన్యసత్యనారాయణగౌడ్, మాజీ ఎంపిటిసి మౌనికప్రసాద్, మాజీ ఉపసర్పంచు గడ్డం రమేశ్,పాఠశాల కమిటీ చైర్మన్ మమత, ఎఎంసి మాజీ డైరెక్టర్ అజయ్‌లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు వై.రాజు, వెంకటేశం, విద్యార్థులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న వినాయక విగ్రహాల అమ్మకాలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో వినాయక విగ్రహాల అమ్మకాలు ఊపందుకున్నాయి. వినాయకచవితి సమీపిస్తుండటంతో నిర్వాహకులు ముందుగానే గణేశ్ విగ్రహాలను తరలిస్తున్నారు. జాతీయరహదారి పక్కన వైభవన్‌కాలనీ, జోడిమెట్ల, చౌదరిగూడ, బైపాస్ రహదారి, శివారెడ్డిగూడ, ఘణాపూర్‌లో పలుచోట్ల భారీ షెడ్లు ఏర్పాటు చేసుకొని కళాకారులు గత మూడు నెలలుగా విగ్రహాలను తయారు చేస్తున్నారు. వంద రుపాయల నుంచి 3 లక్షల వరకు విలువైన వివిధ రూపాలలో తయారు చేసిన విగ్రహాలను అమ్ముతున్నారు. ఘట్‌కేసర్ పరసర ప్రాంతాల వారే కాక ఇతర ప్రాంతాల నుంచి వచ్చి విగ్రహాలను కొనుగోలు చేసి లారీలు, డిసిఎంలు, ఆటోలు, భారీ వాహనాలను తీసుకువెళ్తున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో రహదారి పక్కన చిన్న విగ్రహాలను తీసుకువచ్చి విక్రయిస్తున్నారు.

## రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎడిఎ

**కంగ్టి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మండలపరిధిలోని తుర్కవడగామ్ గ్రామం లో వ్యవసాయ రుణమాఫికి సంబంధించిన రేషన్‌కార్డులు లేని వారి వివరాలు వ్యవసాయ అధికారులు స్వీకరించారు. బుధవారం మండల ప్రత్యేక అధికారి నూతన్‌కుమార్ ఆధ్వర్యంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.2 లక్షల వరకు ప్రభుత్వం రుణమాఫీ చేయగా అందులో కొందరికి రేషన్‌కార్డులేని వారిని గుర్తించి ప్రభుత్వానికి నివే దికలు పంపిస్తున్నామన్నారు. రైతులు ఆయా గ్రామాల్లోగల వ్యవసాయ అధికా రులకు సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎ.ఓ వెంకటేషం, ఏఈఓ షరిఫ్, పీఏసీఎస్ ఛైర్మన్ మారుతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి దేవయ్య, పడాల సంగారెడ్డి, బన్సీ తదితరులు పాల్గొన్నారు.

## డిజె నిర్వాహకులకు ఎస్ఐ సూచనలు

**పుల్కల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లోని డీజే నిర్వాహకులకు ఎస్ఐ బుధవారం తగు సూచనలు చేసి తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. వినాయక మండపాల వద్ద డిజే ఓనర్లు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ డీజేలు ఆపరేట్ చేయాలని సూచిం

## వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ఐ

**శివ్వంపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధ వారం శివ్వంపేటలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి మండపం ఏర్పాటు చేస్తున్న ప్రతి ఒక్క యూత్ ఆన్‌లైన్‌లో అప్లికేషన్ చేసుకోవాలని, మండపాల వద్ద ఎలాంటి గొడవలు లేకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, అదేవిధంగా గణపతి నిమర్జన 9 రోజుల్లో చేసుకోవాలని, నిమర్జనం రోజు డీజే సౌండ్‌లు ఎవరూ పెట్టవద్దని అన్నారు. పోలీస్ నిబంధనలు పాటించకుండా కార్యక్రమాలు నిర్వ హిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. చారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** వినాయకుని మండపాలకు నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పెద్దశంకరంపేట ఎస్ఐ శంకర్ సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండపాలకు కరెంట్ కనెక్షన్ కోసం విద్యుత్ అధికారుల అనుమతులు తీసుకొని డీడీలు తీయాలని సూచించారు. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయకుండా కనీసం టూ వీలర్ వెళ్లేఏందుకైనా దారి ఇవ్వాలన్నారు. డీజేలకు అనుమతులు లేవని, రాత్రి 10 గంటలు దాటిన తరువాత మైకులు ఆఫ్ చేయాలని సూచించారు. మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ పాటించాలని, సీసీ కెమెరాలు, పాయింట్ బుక్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ విఠల్, నాయకులు సుభాష్‌గౌడ్, రాజు, సంగమేశ్వర్, పెరుమాల్‌గౌడ్, సలీం పాల్గొన్నారు.